


# అనివార్యం

రమా చంద్రమౌళి

ముసురు.... ముసురు... ఎనిమిది రోజులనుండి ఒకటే ఎడతెగని ముసురు. ప్రకృతంతా తడిసి ముద్దయినట్టు రొచ్చు... అంతా నీటి వాసన... తేమ వాసన... తడివాసన.

వసుధ వానలోకి చూస్తోంది తదేకంగా

వాన... వాన... ఒకటే వాన... బయట వాన... లోపల వాన... లోలోపల... గుండెల్లో... గుండె లోలోతుల్లో భీకరమ్మైన వాన.

ఇంజనీరింగ్ కాలేజి మూడవ అంతస్తు - పిట్టగోడ నానుకుని వానలోకి చూస్తూ ఆలోచిస్తోంది వసుధ.

"దిసీజ్ షేమ్‌ఫుల్ టుమి... ఒక ప్రొఫెసర్ కూతురువి, ఒక ప్రామినెంట్ యింజనీర్ చెల్లెలివి, ఒక డియెస్పీ ముద్దుల చెల్లెలివి... యిలా సైకిల్‌పై ఇంజనీరింగ్ కాలేజీకి వెళ్తావా... గో బై కార్... కం బై కార్... ట్వంటీఫోరవర్స్ డ్రైవర్ చెట్టుకింద కారుపెట్టుకుని

కూర్చుంటాడు. అడుగు బైటపెడ్తే నీ పాదానికి దోసిలిపడ్తాడు... బట్... నువ్వు మా మాట వినవు... ఆదర్శాలు... ఆదర్శాలు కావాలి నీకు... సిద్ధాంతాలు కావాలి నీకు. సైకిల్‌పై వెళ్తావు... అతి మామూలు బట్టలు వేసుకుంటావు.... అధో ప్రపంచంలో జీవిస్తూ ఆకాశంలోకి ఎగిరిపోతావు...''

నాన్న మాటలు... నాన్న కేకలు... డబ్బే జీవితమై... డబ్బే ఊపిరై... మనిషిని డబ్బుతో మాత్రమే కొలువగలిగే ఓ దుర్మార్గ జీవనశైలికి అలవాటై, మొదట్నుంచీ యిదే ఘర్షణ

అతను కార్పొరేట్ కాలేజీలో చదవమంటాడు.

తను మామూలు ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్లో చదివింది పట్టుబట్టి.

కోటానుకోట్ల మందికి అందుబాటులో లేని విద్య... విద్యను ఓ అందని దినుసును చేసి కార్పొరేట్ బాహువుల్లో బంధించి ఆడిస్తుంటే వికృత నృత్యం చేస్తున్న వ్యవస్థ... ప్రభుత్వాలు... విచ్చలవిడి బహిరంగ దౌర్జన్యాలు... పత్రికల్లో పేజీలకు పేజీలు ప్రకటనలు... లక్షల కోట్లు ఖర్చు... అవినీతి... అవినీతి.... బహిరంగమైన అవినీతి....

''అమ్మా... వర్షం వెలిసేటట్టు లేదు... అందరూ ఎల్లిపోయింఁడ్రు...''

ప్రక్కన అటెండర్ వీరస్వామి...

కాలేజీ అంతా నిర్మానుష్యం-

ఒకటే వర్షం

వసుధ బ్యాగును భుజానికి తగిలించుకుని క్రిందికి దిగి మెట్ల ప్రక్కనున్న తన సైకిల్‌ను తీసుకుంది.

పెడల్‌పై కాలేసి చినుకుల్లోకి...

చినుకులు... చినుకులు... టప టపా...

ఎనిమిది కిలోమీటర్లు తొక్కాలి సైకిల్‌పై యింటికి వెళ్లాలంటే- చిక్కగా చినుకులు... అప్పుడప్పుడు విసురున వీస్తున్న గాలి... గుండుసూదుల్లా గుచ్చుకుంటున్నాయి చినుకులు.

గుచ్చుకోవడం ఓ చిత్రమైన సందర్భం మనిషికి.

చినుకులు గుచ్చుకుంటున్నాయి... మాటలు గుచ్చుకుంటున్నాయి. ఎదుటి మనిషి దుశ్చేష్టలు గుచ్చుకుంటున్నాయి. నచ్చని జీవితం గుచ్చుకుంటోంది.

చిన్నప్పటినుండి తను లైబ్రరీల్లో గంటలకు గంటలు చదివి ఒంటపట్టించుకున్న సిద్ధాంతాలు గుచ్చుకున్నాయి గుండెల్లో...

ఈ మనుషులు యిలా ఎందుకున్నారు...

ఈ మనుషులు... మనుషులుగా ఉండవలసిన రీతిలో ఎందుకు లేరు.

ఈ మనుషులు... యింత వికృతంగా... ఆలోచించేది వేరు, చెప్పేది వేరు, చేసేది వేరు... కనీస మానవ విలువలు లేకుండా ఎందుకింతగా పతనమయ్యారు. ఈ సమాజం ఎటు పోతోంది.

... సైకిల్ పరుగెత్తుతూనే వుంది.

వర్షం కురుస్తూనే వుంది.

తడుస్తూ, పోతూనే వుంది వసుధ.

అప్పుడు మధ్యాహ్నం లైబ్రరీలో చదివిన ఓ కవిత స్ఫురించింది.

''సిస్టమ్ యిర్రిపేరబుల్ అను జీవితకథ'' అని శీర్షిక

కవి అంటాడు

ఈ సైకిల్

చైన్ పోయింది, పెడల్‌పోయింది, సీట్ పోయింది, వీల్‌పోయింది, టైరుపోయింది, ట్యూబ్ పోయింది, బెల్లుకూడా పోయింది. దీన్ని రిపేర్ చేయడం సాధ్యం కాదు- ధ్వంసం చేయాలి. ధ్వంసం అనివార్యం... ధ్వంసానంతరం పునర్నిర్మాణం అనివార్యం- సైకిల్‌పై పరుగుపెడ్తూనే ఉంది వసుధ.

వర్షం కురుస్తూనే ఉంది లోపల... బయటా.

ఎదురుగా ఐదంతస్తుల భవనంపై ఐదువందల అడుగుల హోర్డింగ్ 'మెక్ డెవల్- నం.1'- ప్రక్కన ముఖం కనబడని, బొడ్డూ, స్తనాలు మాత్రమే కనిపిస్తున్న యువతి కవ్వించే బొమ్మ...

వీళ్లకీ, ఈ స్త్రీకి ఏమిటి సంబంధం

స్త్రీలు కూడా బాగా తాగుతారనా, తాగాలనా...!

క్రింద- క్లబ్ సోడా.... అని చిన్నని కనబడని అక్షరాలు-

## పాపం రిచా...

రిచాశర్మ గుర్తుందిగా? నువ్వేకావాలి హీరోయిన్. చక్కటి కనుముక్కుతీరున్న పిల్ల అనుకుంటే అదృష్టం కలిసిరావడంలేదు. ఆ తరువాత వచ్చిన రెండుమూడు సినిమాలు కూడా ఆ పిల్లకు పెద్దగా లిఫ్ట్ ఇవ్వలేదు. ముంబై వెళ్లిపోయి తన అదృష్టాన్ని పరిశీలించుకుంది. కానీ అక్కడా అదే సీను. సరైన సినిమాలు పడకపోవడం ఆమె దురదృష్టం. మొన్నీమధ్యనే విడుదలయిన ఆ పిల్ల హిందీ సినిమా కౌన్ హై జో సప్నే మే ఆయా కూడా చీదేసింది. కొంచెం హైటుంటే బాగుంటుందంటారు తెలిసిన వాళ్లు. కానీ అంతకన్నా పొట్టి పిల్లలు మంచి సినిమాలు సంపాదించుకోలేదా?





## దియాకు దివ్యజ్ఞానం

చాలరోజులు ఆలోచించాక దియామిర్జా ఇక నిర్ణయానికి వచ్చేసింది. ప్రియాంక, తనూ ఒకేసారి తెరంగేట్రం చేశారు. కానీ ప్రియా అందరికీ ప్రియతమురాలైపోయింది. తను మాత్రం గొంగళిలా అక్కడే వుండిపోయింది. దియాకు విషయం బోధపడింది. పొద్దున్నే భట్ సోదరులకు ఫోన్ చేసింది. వాళ్లు తీస్తున్న కొత్త సినిమాల్లో చాన్స్ అడిగింది. ఇప్పుడు 'తుమ్‌సా నహీ దేఖా' సినిమాలో దియా హీరోయిన్. ఇమ్రాన్‌హష్మీ హీరో. రెండు ముద్దుసీన్లూ, ఒక వర్షంపాటా ఇందులో వున్నాయి. దియాకు మంచి రోజులు వచ్చాయి.

రూల్స్... రూల్స్... ఎవ్విరీథింగ్ ఈజ్ వితిన్ ది ఫ్రేమ్‌వర్క్ ఆఫ్ రూల్స్ మిసింటర్ ప్రిటిషనాప్ రూల్స్-

ఎక్కడున్నాయి రూల్సీదేశంలో

శారదాచట్టం అరచి అరచి నిద్రపోయి, చచ్చిపోయి, సమాధైపోయింది- ఎవడు మానేశాడు కట్నం తీసుకోవడాన్ని.... ఎవడు మానేశాడు కట్నం ఇవ్వడాన్ని-

ఎవడో రాశాడు

''యువతిగా కట్నాన్ని నిరసించి

ఒక తల్లిగా కట్నాన్ని కాంక్షించి...''

స్త్రీకి స్త్రీయే శత్రువా...?

కట్నాల చట్టాలు, బూతు సినిమాల సెన్సార్ చట్టాలు, గుండాల నిర్బంధ చట్టాలు, విచ్చల విడి మీడియాపై నియంత్రణ చట్టాలు-

అన్నీ ఉన్నాయి... కాని ఏవీ లేవు... ఏవీ పనిచేయవు.

యువతకు జిఆర్ఐ టోఫెల్‌లు కావాలి... అమెరికా వెళ్లాలి... క్విక్ మనీ కావాలి... రాత్రికి రాత్రి కోటీశ్వర్లయి...

డ్రీమ్స్... స్వీట్ డ్రీమ్స్... వలసల డ్రీమ్స్

తమను తాము కార్పొరేట్ సంస్థలకు అమ్ముకునే డ్రీమ్స్

తల్లిదండ్రులు పిల్లలను విదేశాలకు తరమాలని డ్రీమ్స్... తొందరగా డాలర్లను బ్యాంకుల్లో బంధించి సుఖాలను పొందాలని డ్రీమ్స్.

చినుకులు... చినుకులు పెద్దవైపోతున్నాయి

వర్షం పెద్దదైపోతున్నది... వసుధ లోపల వర్షం పెద్దదైపోతున్నది.

సైకిల్ తడిరోడ్డుపై జర్రున జారిపోతోంది... వేగంగా... వాన నీళ్లు ఆమె ముఖంపై నుండి ధారలు ధారలుగా కారుతున్నాయి.

అకస్మాత్తుగా... హాండిల్‌కు తగిలించిన పుస్తకాల బ్యాగ్ ఔటర్ పాకెట్‌ను తడిమింది చేతితో.

ఉబ్బెత్తుగా వస్తువు తాకింది.

పిస్తోలు భద్రంగానే ఉందన్నమాట... తృప్తిగా ఊపిరి పీల్చుకుని పెడల్‌పై బలంగా కాళ్లను అదిమి...

రాత్రి దృశ్యం జ్ఞాపకమొచ్చిందామెకు.

తమ యిల్లంతా డబ్బు కంపు

అమ్మ, చిన్నమ్మ, అత్తమ్మ- అందరూ మెడల్లో కిలోల కొద్దీ బంగారం ధరించి,

ఎప్పుడూ టీ.విలో సీరియల్స్

లేడీ విలన్లు, బ్రూటల్ కుతంత్రాలు... వాటిపై చర్చలు.

ఆడదంటే సొమ్ములు, పట్టు చీరలు, ఖరీదైన బంగళాలు, కార్లు- వీటిలోనే సమాధైపోయిన తన కుటుంబం స్త్రీ పరివారమంతా విసిగి విసిగి- మొన్న రాత్రి ఒక చెంబుతో విసిరేసింది తను... టీ.వి. స్క్రీన్ భళ్లున పగిలి.

అందరూ షాక్ తిని... తన వంక పిచ్చిదానిలా చూసి...

తను మౌనంగా మెట్లెక్కి నడిచి వెళ్లిపోయింది.

ఏదో ఒక ఉద్ధృతమైన, అనూహ్యమైన నిరసన పెల్లుబుకుతోంది తనలో-

ఎవరిమీద....

తన తల్లిమీద, తండ్రిమీద, వ్యవస్థ మీద

అవినీతి దుష్ట సంస్కృతి మొదట ప్రతి కుటుంబస్థాయిలో వ్యక్తులు వ్యక్తులుగా మొదలై.... లంచం యివ్వడం నేరమనే భావన లేక, లంచం తీసుకోవడం తప్పనే భావన లేక, అన్ని స్థాయిల్లో అవినీతి ఎదిగి ఎదిగి- అదుపు తప్పి...

స్వేచ్ఛా విశృంఖలత్వమై

స్వతంత్రం విచ్చలవిడితనమై... బరితెగించి విజృంభిస్తూ

- ఎవరు అడ్డుకట్ట వేయాలీ స్థితికి. ఎవడు రక్షించాలీ సమాజాన్ని... ఎవడు సరిదిద్దాలీ సంక్షోభసంక్లిష్టతలను. కాన్సర్‌లా

వ్యాపిస్తున్న ఈ రుగ్మతలను ఎవరు నిర్మూలించాలి.

వసుధ సైకిల్ తొక్కుతూనే ఉంది వేగంగా

వర్షం విషయం ఆమెకు స్ఫురించడం లేదు

మొన్న రాష్ట్రపతి పాల్గొన్న విద్యార్థుల సమావేశం గురించిన సన్నివేశం జ్ఞాపకమొచ్చిందామెకు. తను కూడా పాల్గొందందులో.

ఒకరడిగారు- ''ఈ దేశంలో అవినీతి ఎలా నిర్మూలించబడ్తుంది'' అని రాష్ట్రపతి కలాంను.

అవినీతిని నిర్మూలించే వ్యక్తులు ముగ్గురే అని అన్నారు రాష్ట్రపతి. తల్లిదండ్రీ, గురువూ అని.

తండ్రి లంచాలు తీసుకుని కట్టలు కట్టలు తల్లికిస్తాడు.

తల్లి పట్టుచీరలు, సొమ్ములు ధరించి డబ్బును దాస్తుంది.

గురువులు సర్వావినీతిమార్గాలతో డబ్బు సంపాదనలో తలమునకలై ఉంటారెప్పుడూ

అప్పుడు... అవినీతి కట్టలు తెంచుకుని వరదై ప్రవహిస్తూ...

ఎందుకో నవ్వుకుంది వసుధ.

వర్షపు ధారలు ఆమె పెదవులపై తళుక్కున మెరుస్తూ కారుతున్నాయి.

తన తండ్రి ఈ సంవత్సరం యింజనీరింగ్ ఎంట్రన్స్ కన్వీనర్

తన చిన్నాన్న ఒక ముప్పయి కోట్ల రూపాయల ఆనకట్టకు ప్రాజెక్ట్ యింజనీర్.

తన మరో చిన్నాన్న సిటీ డిఎస్పీ- అన్నీ సెటిల్‌మెంట్సే.

మొన్న రాత్రి తను ఆనకట్టను కట్టే కార్పొరేట్ సంస్థ చిన్నాన్నకు ఐదుకోట్ల లంచం ఏ రూపంలో యివ్వాలో ఎగ్జిక్యూటివ్స్ ఆయన బెడ్‌రూంలో చర్చించుకుంటూ పార్టీ చేసుకుంటుండగా చూసింది.

గుండెలో వరుసగా పేలే డైనమెట్లు... క్షీణ ప్రమాణాలతో నిర్మించే ఆ ఆనకట్ట కూలిపోతుంది ఏదో ఒకనాడు... ఆనాడు ఎందరు మరణిస్తారో.

నిన్న రాత్రి రాష్ట్రంలో కార్పొరేట్ విద్యాసంస్థల సమిష్టి బ్రోకర్ నాన్నను కలిసి లక్షలున్న బ్రీఫ్‌కేసును నాన్నకిచ్చి ప్రశ్నల కవర్‌ను తీసుకెళ్లడం గమనించింది తను.

ఏమిటిది... ఏం జరుగుతోందిక్కడ.

ఆచార్యదేవోభవ-

ఎవడు ఆచార్యుడు... ఏమి చేస్తున్నాడీ ఆచార్యుడు.

ఆచార్యుడే తండ్రి... పితృదేవోభవ

సిగ్గేస్తోంది... చచ్చేంత సిగ్గేస్తోంది... కంపరమెత్తుతోంది... ఒళ్లంతా అశుద్ధమయమై బురదలో పందివలె ఉండిపోయినట్టు అసహ్యమేస్తోంది.

వాన... వాన... ఒకటే వాన

ఎడతెగని ఆలోచనల వాన... ఎటూ తోయని 'కింకర్తవ్యం' ముసురు-

దొంగతనంగా ఉదయం తీసుకుని పుస్తకాల సంచీలో దాచిన చిన్నాన్న పిస్టల్.

'కిం కర్తవ్యం'- ప్రశ్న

కలుపు మొక్కల నిర్మూలన అనివార్యమే కదా- అది హింసవుతుందా

మొక్క పెరుగుదలకు చీడ నిర్మూలన అవశ్యమే కదా. అది రక్షణే కదా.

సైకిల్ వేగంగా వచ్చి, బంగళా ముందు.... బ్రేకులు వేయబోతుండగా,

విశాలమైన ముందు వాకిట్లో

గుమికూడిన పోలీసులు, మీడియా జనం, వీడియో కెమెరాలు, ఫొటోగ్రాఫర్లు...

''రాత్రింబవళ్లు కష్టపడి ప్రాణప్రదంగా ఈ పరీక్షకు సిద్ధమైన లక్షలమంది విద్యార్థుల జీవితాలు మీరు పేపర్ లీక్ చేయడం వల్ల ఈ రోజు ధ్వంసమైపోయాయి. దీనికి మీ సంజాయిషీ ఏమిటి-''

ప్రశ్న... స్పష్టంగా.... ప్రకృతినిండా విస్తరించి ధ్వనిస్తున్నట్టు ప్రశ్న... విలేకరులు అడుగుతున్నారు-

తన తండ్రిని ... ప్రశ్నిస్తున్న ఎవరో మీడియా వ్యక్తి

తలవంచుకుని... నాన్న... ప్రొఫెసర్... ప్రముఖ విద్యావేత్త డాక్టర్ నరసింహారావు....

సిగ్గు సిగ్గు.... భరించలేని సిగ్గు

''నో కామెంట్ ప్లీజ్....'' జనాన్ని తోస్తున్న చిన్నాన్న... డీఎస్పీ చిన్నాన్న... అవినీతికి మారుపేరైన చిన్నాన్న.

వసుధ... పుస్తకాల సంచీలోనుండి పిస్టల్‌ను బయటకి తీసింది.

ఢాం.... ఢాం... ఢాం....

రెండే బుల్లెట్లు-

యిద్దరు వ్యక్తులు నేలపై పడిపోయారు ధబాలున.

ఆమె నిశ్చలంగా నిలబడి వుంది... వానలో

వీడియో కెమెరాలు ఫ్లాష్ మెరుపులను కురిపిస్తూండగా వర్షం కురుస్తూనే ఉంది... కుండపోతగా... ఎడతెగకుండా ధారలు ధారలుగా...

## ప్రియాంక అతిశయోక్తులు

సినిమాల్లో వేషాలు లేకపోయేసరికి ప్రియాంక చోప్రా ఏదేదో మాట్లాడుతూ వుంది. తనకి ప్రేమ అంటే అయిష్టమట. ప్రేమపై కవిత్వాలు రాసేవాళ్లని చూస్తే చిరాకట. ప్రేమంటే ఆకర్షణ మాత్రమే అంటోంది. 'నాకు ఎక్సర్‌సైజ్‌లు చేయడం ఇష్టముండదు. మా అమ్మ నెత్తినోరూ మొత్తుకున్నా ఎక్సర్‌సైజ్ చేయను. తిండి కూడా ఇష్టమొచ్చింది తింటాను. పావ్‌బాజీ, పిజ్జాలను అస్సలు వదిలిపెట్టను. పుస్తకాలు చదవడం ఇష్టం. అన్నిటికంటే ఇష్టమైంది నిద్రపోవడం' అని అంటోంది. వేషాలు తగ్గితే నిద్రపోక ఇంకేం చేస్తుంది?

